కథ

# మొగలిపొద

## అవధానుల సుధాకరరావు

**పుచ్చ పువ్వులాంటి వెన్నెల... శీతాకాలపు చలి హాయిగా, ఆహ్లాదకరంగా ఉంది. వయసులో ఉన్న జంటలకి చక్కటి అవకాశం! 'పొందు'లో సుఖించడానికి బహుపసందైన వాతావారణం!!**

**కాని... ఆ పడగ్గదిలో పరిస్థితి అందుకు భిన్నంగా వుంది. భీముడు తలకింద చేతులు పెట్టుకుని, సైకప్పు కేసి చూస్తూ నిస్తేజంగా పడుకుని ఉన్నాడు.**

మల్లిక మరోపక్కకి తిరిగి, అలా చూస్తూ, వేడి నిట్టూర్పులతో క్షణాలు లెక్కిస్తోంది. ఆమె తెల్లచీర, జడనిండా మల్లెపూలతో 'అప్సరస'లా ఉంది. ఆమె అందచందాలు, ఒంపుసొంపులు సమ్మోహనాస్త్రాలు సంధిస్తున్నాయి. కాని, భీముడిలో ఉలుకు, పలుకు లేదు. మొద్దులా పడి ఉన్నాడు. అసహనంతో ఇటు తిరిగింది మల్లిక. పైటకొంగు పక్కకు జరిగింది. కళ్ళు చెదిరే ఎదల అందాలకి తెరచాటు తొలిగింది. తన శరీరాన్ని భీముడి ఒంటికి సన్నిహితం చేసింది. ఆమె పరువాలు మెత్తగా.... పూల గుత్తుల్లా తాకుతున్నా, భీముడిలో చలనమే లేదు. నిస్సహాయంగా, ఉక్రోషంగా అతడికి దూరం జరిగి, నిద్ర కోసం విఫలయత్నం చేసింది మల్లిక. తనువు తపంతో రగిలిపోతోంది. వయసు బుసలు కొడుతోంది. 'తృప్తి...' అది తప్ప, మరో మార్గం లేదు, అలజడి తీరడానికి... జ్వాలలు చల్లారడానికి. భీముడు కండలు తిరిగిన మగాడు. ఆడదానికి స్వర్గం చూపగల, చేవగల ధీరుడే. ఎన్ని తీయని రాత్రులు వాడు తనని చిత్తు చేయలేదు? ఆ 'పవరు', పరాక్రమం... అబ్బో...! రాత్రంతా తనతో జాగారం చేయించలేదూ...? మల్లిక గతంలోకి జారుకుంది.

***

భీముడు ఎత్తుగా, బలంగా, నల్లగా గవిడి గేదెలా ఉంటాడు. మల్లిక సన్నగా, నాజూగ్గా, పువ్వులా ఉంటుంది. ముట్టుకుంటే మాసిపోయే సౌందర్యం, సౌకుమార్యంతో యమ చలాగ్గా, ఏమాత్రం భయం లేకుండా భీముడ్ని ఆటపట్టిస్తూ, మీద మీద పడిపోతూ ఉంటుంది. కవ్విస్తుంటుంది. తనకి పెళ్ళి సంబంధాలు చూస్తున్న తండ్రితో, తెగేసి చెప్పింది. 'భీముడు బావే నా మొగుడు! నువ్వేం చేస్తావో నాకు తెలీదు. ఆడితో తాళి కట్టించుకోవడమే, నా ఆడజన్మకి సార్ధకత...'' అంది. భీముడు ఒప్పుకోలేదు. ససేమిరా వీల్లేదన్నాడు. మల్లిక నా పెళ్లామేంటి.... దాన్ని చూస్తే, నాకసలా ఆలోచనే కలగదని, ఖరాఖండిగా తేల్చి చెప్పాడు.

మల్లిక రోషంతో బుసలు కొట్టింది. ఆడది తల్చుకుంటే, ఏదైనా సాధించగలదు. నచ్చిన మగాణ్ణి 'వశం' చేసుకోవడం, దారికి తెచ్చుకోవడం స్త్రీకి వెన్నతో పెట్టిన విద్య. ఒరేయ్ భీముడు! నువ్వు వెర్రెత్తి, నా వెనకపడేలా చేసుకోకపోతే నా పేరు మల్లికే కాదు... అనుకుంది, పంతంతో ఉడికిపోతూ...

భీముడు లారీ నడుపుతాడు. మనిషీ బండలా ఉంటాడు. కోడిమాంసం, నాటుసారా రోజూ కావాలి. పెళ్లికాకముందే స్త్రీ సుఖానికీ అలవాటు పడ్డాడు. రోజుల తరబడి నిద్రలేకపోయినా ఆగుతాడు కాని మందు, మగువ, మాంసం ఈ మూడింటిలో ఏ ఒక్కటీ లోపించినా, భీముడు పిచ్చివాడవుతాడు.

మల్లిక బావమీద మనసు పట్టం ఈనాటి ముచ్చట కాదు. ఆమెకి ఈడు రాకముందే భీముడి పట్ల మోజు పెంచుకుంది. అయితే భీముడు ఆమెని లెక్కచేసేవాడు కాదు. మల్లిక అతని కంటికి ఆనేది కాదు. ఆమెని ఓ చిన్నపిల్లలా భావించేవాడు. అతను నిరాకరిస్తున్నకొద్దీ, మల్లికకి ఇష్టం అంతకంతకూ పెరుగుతోంది. వాడు పిచ్చిపిచ్చిగా రోజూ కల్లోకొచ్చేస్తున్నాడు. మామూలుగా కాదు... కసికసిగా తనని అనుభవించేస్తున్నట్లు.. తన పొగరణిచేస్తున్నట్లు... మురిసిపోతూ, తను వాడి బలమైన వొంటిని అల్లుకుపోతున్నట్లు... ఆ కలలన్నీ ఎలాగైనా నిజం కావాలి. అవుతాయనే ధీమా వుంది మల్లిక్కి. ఆ మంచిరోజూ.. ఎదురు చూసిన ఆ శుభ ఘడియలు... రానే వచ్చాయి. తన అదృష్టం పండినందుకు మల్లిక మురిసిపోయింది.

బావకోసం స్వయంగా కోడికూర, చేపల పులుసు తయారు చేసుకుని వచ్చింది మల్లిక. భీముడి జాడ లేదు. లారీ వేపచెట్టుకింద విశ్రాంతి తీసుకుంటోంది. భీముడు స్నానానికి తోట దగ్గరకు వెళ్ళినట్లు తెలుసుకుంది. దేవుడు వరం ఇచ్చినంత సంతోషం కలిగింది.

ఊరుకి రెండు మైళ్ళ దూరాన వున్న మామిడి తోట దగ్గరకు చెంగుచెంగున గంతులు వేస్తూ, చేరుకుంది. ఆమె మనసులో తీయని ఊహల సందడి... నరనరాన కోరికల ప్రకంపన.. ఒళ్ళంతా మత్తు కమ్మినట్లయింది. కళ్ళలోంచి వెచ్చటి ఆవిరులు...


***

భీముడు దిగుడు బావిలో ఈతకొడుతూ కన్పించాడు.

''బావా! నాకు ఈత నేర్పించవూ..?'' పైనుంచి అడిగింది.

''అమ్మో... నీకా? నన్నూ ముంచేస్తావు..'' నీళ్ళలోంచి చెప్పాడు భీముడు.

అంతెత్తు మీంచి ధబ్బున బావిలోకి దూకేసింది మల్లిక. ఆమె ఎక్కడ మునిగిపోతుందోనని భీముడు, మల్లికని సురక్షితంగా చేతుల మధ్య పట్టుకున్నాడు. మల్లిక గట్టిగా హత్తుకుంది. భీముడి ఒంట్లోనూ వేడి పుట్టింది. ఆమె ఒళ్లంతా తడుముతున్నాడు.. తడి వొంటిమీద, వేడి ముద్దులు ముద్రిస్తున్నాడు.. మల్లిక మైకంతో మెలికలు తిరుగుతూ, భీముణ్ణి తనకేసి బలంగా అదుముకుంటోంది. కాళ్ల కింద జరజరా ఏదో కదిలినట్టె మల్లిక ఉలిక్కిపడ్డది. త్రాచు... మెలికలు తిరుగుతూ వెళ్ళిపోయింది. ఆ



సమీపంలోనే వుంది ఓ ''మొగలిపొద''. పక్షులు, పిట్టలలాగే, పాములు కూడా సహజం పల్లెవాసులకి. వాటిదారిన అవి పోతుంటాయి. మనుషుల్ని చూసి అవి కూడా భయపడతాయి. ఎంత తీయని ఊహ...!:

***

భీముడు తనని గట్టిగా కౌగిలించుకుని, నలిపి వెయ్యాలని కోరుకుంటోంది మల్లిక. కాని... ఆ అవకాశమే కలిసిరావడం లేదు. ఇప్పుడు కొంచెం ముందొచ్చి వుంటే, నీళ్ళలోకి దూకి, భీముడి ఒడిలో వాలి పోయేది. ఎలాగైనా... ఈవేళ ఆ అవకాశాన్ని చిక్కించుకోవాల్సిందే...

''ఏంటే ఇటొచ్చావు..?'' అడిగేడు భీముడు. ఖాకీనిక్కరు మీదున్నాడు. పైన ఏ ఆచ్ఛాదనా లేదు. విశాలమైన ఛాతీ... కండలు తిరిగిన వొళ్ళు... ''నీకోసమేనోయ్'' అంది తమకంగా.

''నాకు బోల్డు పనులున్నాయి. వెల్లెళ్ళు...'' అన్నాడు.

''వెళ్తాగాని, నాకు మామిడికాయలు కావాలి''

''అలాగే. కోసిస్తా ఉండు..''

''నువ్వు కోసిస్తే ఎవడిక్కావాలి నేనే స్వయంగా కోసుకుని తినాలి. ఉప్పు, కారం కూడా తెచ్చుకున్నాను...''

''కోసుకో'' అన్నాడు భీముడు తేలిగ్గా.

''మరి... నన్నెత్తుకో..'' అంది మల్లిక, చేతులు చాచి ''త్వరగా కానీ...'' అంటూ రబ్బరు బొమ్మలా మల్లికని పైకి లేపాడు. మల్లిక కావాలని ఆలస్యం చేస్తోంది.

''ఇటు కాదు, అటు.. కొంచెం వెనక్కి నడు...'' అంటూ ఏదేదో చెప్తోంది. భీముడి చేతులు ఆమె జఘనసీమపై స్థిరంగా నిలిచేయి...

అతని ఊపిరి వెచ్చగా ఉదరాన్ని తాకుతోంది. మల్లి కకి తిమ్మిరిగా వుంది. ప్రయత్నపూర్వకంగా భీముడు కింద పడేలా చేసింది. అతనిమీద మల్లిక

''ఏం మగాడివోయ్ బావా! నా బరువు కూడా మొయ్యలేవా?'' అంది ఉడికిస్తూ. తన శరీరంపైన ఆమె దేహం... భీముడికి గమ్మత్తుగా ఉంది

''ఏయ్ మరదలు పిల్లా! నన్ను ఆట పట్టిం చకు...'' బింకంగా అన్నాడు.

''ఏం చేస్తావేంటి...?'' కవ్వింపుగా అడిగింది.

''ఏమీ చెయ్యను. నా మీదెంత సేపుంటావు ఇలాగ?'' భీముడు విసుక్కుంటూ అన్నాడు.

''అదే ఇంకో మగాడైతే.. ఈపాటికి...'' రెచ్చగొ డుతూ అంది మల్లిక.

అంతే భీముడు ఒక్కసారిగా ఆమెని కిందకు నెట్టి, తను ఆమె పైకొచ్చాడు. నిలువునా ఆక్రమిం చుకున్నాడు. తుఫానులా చెలరేగి పోతుంటే, మల్లిక తన స్త్రీత్వాన్ని సంపూర్ణంగా అతనికి అర్పించు కుంది. పొద్దుగూకేదాకా, నిరాటంకంగా, స్వేచ్ఛగా సాగింది వారి ప్రణయకేళి. నరసంచారం లేని ఆ మామిడితోటలో, మల్లిక మనసుతీరా భీముడితో తీయని అనుభవాలు పంచుకుంది. 'మొగలిపొద' లోనూ ఆ ముచ్చట తీర్చుకున్నారు. పాముల్తో ఆడుకుంటాడు భీముడు. ఎడంచేత్తో గిరగిరాతిప్పి, విసిరి అవతల పారేయగల మొనగాడు. వాడికి అందం ఆ కోరమీసమే. ఆ చేతులు ఇనపకడ్డీలే. అలుపుసొలుపు లేకుండా వాడు తనని అలరి స్తుంటే, స్వర్గంలో విహరించింది మల్లిక.

చీకటి పడుతోంటే, ఇద్దరూ ఇంటిదారి పట్టేరు. ఆ తరువాత నెలకే, భీముడు బుద్ధిగా తాళి కట్టేడు మల్లికకి. శీలాన్ని పణంగా పెట్టి, సాహసం చేసి, సాధించింది మల్లిక. భీముడు బావతో జీవితం పంచుకోవాలన్న చిన్నప్పటి కోరిక నెరవేర్చుకుంది.

***

భీముడి కసలు పెళ్ళిమీదనే ధ్యాసలేదు. అసలా అవసరమేముంది? తన పిలుపుకోసం పడుచుపి ల్లలు 'క్యూ' కడతారు. కేవలం తనకే పరిమితమై అంకితమైన ఖాతాలూ ఉన్నాయి. తనతో సుఖం అనుభవించిన ఆడది, మళ్ళీ తనని రప్పించుకోడా నికి ఎంత తహతహలాడుతుందో తెలీదా? ఒకవేళ తను పెళ్ళి చేసుకోదల్చుకున్నా, ఆ స్త్రీ మాంచి బలంగా, బిగువుగా, కైపెక్కించే వొంపులు కలిగి ఉండాలి. మల్లిక సన్నగా, నాజూగ్గా ఉంటుంది. తన దూకుడికి ఏం తట్టుకుంటుందా పిల్ల... అనే అభిప్రాయం ఏర్పరచుకుని, ఆమె గురించి పట్టించు కునేవాడు కాడు. కానీ.. ఎంత తెగింపు? ఏమి ఉత్సాహం తనకు అన్నివిధాలా తగిన జోడీ. ఆ రోజు మామిడితోపులో అలుపు సొలుపు లేకుండా తనని ఉత్సాహపరిచింది. అంతకుముందు ఎందరో ఆడవాళ్ళతో సంబంధం ఉన్నా, ఇదే తొలి అనుభ వంలా, సరికొత్తగా అన్పించింది మల్లికతో. పదహా ర్రోజుల పండగయ్యేదాక, పచ్చని ప్రకృతి అందాల మధ్య, చిలకాగోరింకల్లా ఆటపాటలు, సయ్యాటల్లో మునిగితేలారు.

ఆ మర్నాటి నుంచి భీముడు 'లారీడ్రైవర్' అవ తారం ఎత్తాడు. ఇంటిమొహం చూసేది వారానికొ క్కసారి. మల్లిక ఒక్కదానికే విరహబాధ. భీముడు మళ్ళీ యధావిధిగా పాత ఖాతాల్ని పలకరించడం ప్రారంభించేడు. ఒకరోజు వైజాగ్ నుండి తిరిగొస్తుం డగా, నూకరాజు అనే కాంట్రాక్టర్ కిరాయి మను షుల్ని పెట్టి, 'హాకీస్టిక్స్'తో భీముడి నడుం విరగ్గొ ట్టించాడు. అతడి ఉంపుడుగత్తెతో భీముడు సంబంధం పెట్టుకోవడమే అతడు చేసిన నేరం.

***

భీముడు మంచాన పడ్డాడు. ఇంటిముందు 'లారీ' మీద ఇంతెత్తున దుమ్ము పేరుకుపోయింది. భీముడు ఇంకో నెలదాకా ఇల్లు కదలకూడదన్నారు డాక్టరు. ప్రాణానికి ప్రమాదమేమీలేదు కాని, తగి లిన దెబ్బలు అతడి పురుషత్వానికి ముప్పు తెచ్చాయి.

పెళ్ళయింతర్వాత మల్లిక ఒళ్ళు చేసింది. ఒంపు సొంపుల వైశాల్యం పెరిగి, పొందుగ్గా, శిల్పంలా తయారైంది. మాంచి రంగు కూడా వచ్చింది. జడ నిండా పూలు పెట్టుకుంటే చాలు, దేవకన్యలు కూడా దిగదుడుపే. ఆమె కళ్ళెదురుగా తిరుగు తుండే, భీముడు నిస్సహాయుడిలా, తలదించుకునే వాడు. మగవాడికి చేతకానితనం ఎంత కఠినశిక్ష! దానికంటే చావేనయం కదూ..! మల్లిక మరింత 'ప్రేమ'గా చూసుకుంటోంది మొగుణ్ణి, తనే అన్నం తినిపించేది. ఒకరోజు అన్నం ముద్దలో అతడి కన్నీటి చుక్కలు రాలిపడ్డాయి.

''ఎందుకేడుస్తున్నావ్ భీముడు? ఏంటి నీ బాధ? నాతో చెప్పవూ?'' ఆర్తిగా, లాలనగా అడిగింది మల్లిక. భీముడు ఆమె వొడిలో ముఖం దాచుకు న్నాడు. చెప్పలేడు తన బాధని ఆమెతో పంచుకో లేడు. నపుంసకుడిగా నరకం అనుభవించనూ లేడు.. కాని.. మల్లిక అర్థం చేసుకుంది. వైద్యులు ఏమీ చెయ్యలేకపోయారు. తను ప్రయత్నించి చూస్తే తప్పేంటి.... భీముడు మళ్ళీ మునుపటి మగవాడవుతాడని తన నమ్మకం.

***

భీముడు కాఫీ తాగుతున్నాడు. మల్లిక ఇల్లు ఊడ్చే పనిలో ఉంది. భీముడు అప్పుడప్పుడు ఆమె కేసి చూడకుండా, ఉండలేకపోతున్నాడు. మల్లిక పైట తొలిగి, వొంగి ఊడుస్తూండటం వల్ల, సగ భాగం వక్షద్వయం కనువిందుగా ఊరిస్తోంది. మల్లిక పసిగట్టింది. పరవాలేదు. భీముడు త్వర లోనే పులిలా మారతాడు అనుకుంది.

ఇంకోసారి.. మల్లిక 'బాత్‌రూం'లో ఉండి, భీముడిని కేకేసింది సబ్బుకోసం. భీముడు ఆమెకి సబ్బునందించి, పూర్తి నగ్నంగా ఉన్న దేహసౌంద ర్యాన్ని గుడ్లప్పగించి చూసేడు. మల్లిక గమనిం చింది. అతడి అలజడిని. ఇంకో సందర్భం వచ్చాక, అప్పుడు భీముడి చేత జూలు విదిలింప చెయ్యాలి..



అనుకుంది.

***

పౌర్ణమిరాత్రి. వెన్నెలతో పోటీ పడుతోంది, మల్లిక అందం, తెల్లచీర, సన్నజాజులతో సమ్మోహనంగా, దేవతలా వుంది మల్లిక. సరికొత్త మల్లికని అబ్బురంగా చూస్తున్నాడు భీముడు.

గిన్నెలో తెచ్చిన పాయసాన్ని, ప్రేమతో భీముడికి తినిపిస్తోంది మల్లిక. ఆ రోజు ఆమె పుట్టినరోజు. భీముడికి లోలోపల బాధ ముల్లులా గుచ్చుతోంది "మల్లీ! ఎంతో ఇష్టపడి నన్ను కట్టుకున్నావు. ఇప్పుడేం బావుకున్నావు?" అనడిగాడు.

"ఒంగోలు గిత్తలా ఉన్నావు. నీకేం తక్కువ బావా...?" అన్నది.

"విగ్రహ పుష్టేకదా! నీ కోరిక తీర్చలేను. విషమివ్వరాదూ, నీ చేత్తో..."

"ఏం లాభం... అది కాస్తా అమృతంలా మారిపోతుంది. అయినా... అంతదాకా ఎందుగ్గాని, కాస్సేపు మనం తమలపాకు ఆట ఆడుకుందామా...." అనడిగింది మల్లిక.

భీముడు "అదేం ఆట?" అనడిగాడు, ఆశ్చర్యంగా.

"ఇది స్త్రీ పురుషుల జంట ఆడుకునే సరదా సయ్యాట.."

"నీకెవరు చెప్పారు..?"

"చూసా.. నా చిన్నప్పుడు పెళ్ళయిన మూడోరోజు, మా అక్కా, బావ ఆడుకుంటుంటే..." అన్నది మల్లిక.

భీముడు ఉత్సాహంగా సరేనన్నాడు.

మల్లిక అన్ని సుగంధ ద్రవ్యాలతో ఓ తాంబూలం తయారుచేసింది. దాన్ని ముందుగా తన నోట్లో పెట్టుకుంది. భీముడి ముఖాన్ని దగ్గరకు తీసుకుంది. నాలుగు పెదవులు చేరువయ్యాయి. ఒకటిగా అతుక్కుపోయాయి. తాంబూలం ఈ నోటినుంచి ఆ నోటికి ఆ నోటినుంచి ఈ నోటికి ప్రేమయాత్రలు చేస్తోంది. అధరచుంబనమూ జరుగుతోంది పనిలో పనిగా. తాంబూలం పూర్తి కావస్తుండగా.. భీముడు మల్లికని ఆక్రమించుకున్నాడు. ఆమె చేతులు బలంగా చుట్టుకున్నాయి. పక్కనే 'మొగలిపొద' లోంచి మిన్నాగుల బుసలు.. భీముడు చురుగ్గా చెలరేగిపోతుంటే , మల్లిక తీయని మూలుగులతో, ఉక్కిరిబిక్కిరవుతూ అతడిలో రగులుతున్న అగ్నికి ఆజ్యం పోస్తోంది... ఆమె ముఖం రాగరంజితమవుతోంది.. మోహావేశంతో... తెల్లారిపోతున్నా భీముడు భగభగమండే కాంక్షతో ప్రజ్వరిల్లుతూ మల్లికని మురిపిస్తూ, మత్తెక్కిస్తూ ఉన్నాడు.

"మల్లీ! నువ్వు ప్రసాదించిన ఈ మగటిమి, ఇకమీదట నీకే అంకితం..." చెప్పాడు భీముడు. రక్తి, అనురక్తి మిళితమైన కంఠంతో. మల్లిక పులకరిస్తోంది – ఒంటిమీద ఎన్నెన్నోచోట్ల అతను ముద్రించిన తీయని గుర్తులు – కమ్మటి గాయాల్లై, మధురంగా మంట పుడుతుంటే...

*


విరునామా

ఎ. సుధాకరరావు

ఫ్లాట్ నెం. 203, వరలక్ష్మి అపార్ట్‌మెంట్స్,


అలకాపురి, రోడ్ నెం. 5,

హైదరాబాద్ – 500 035


# అన్నమయ్య మధుర భక్తి

ఎంత గబ్బితనమే నీకింతలోననే
మంతనపు వినయాల మానినివి నీవు

కొండవంటి దొర వచ్చి కోరి వాకిట నుండగ
అండనున్న చెలులు ప్రియము చెప్పగా
నిండుకొన్న చలమున నిలుచున్న దానవునీ
గుండె యెంతరాయే కడు కోమలివి నీవు



చేతి నీ విభుడు నిన్ను చెట్టివట్టి వేడుకోగా
కోరికలు నీలోనే కొనసాగగా
మారుకొన్న యలుకతో మాటలాడేవతనితో
సారెనింత వెగటేలే జవ్వనివినీవు

ఇంతటి శ్రీవేంకటేశుడెనసి బాసలియ్యగా
సంతమై మరుబలమె సాకిరి కాగా
వింతరతులనే చొక్కి వెరగుతోనుందానవు
చింత ఇకనేలే మేలు చేకొన్న దానవు

ఈ సంకీర్తనలో నాయిక తన ప్రియుని పట్ల ఎలా అనుకూలవతిగా ప్రవర్తించాలి అనే ధర్మాన్ని అన్నమయ్య వివరిస్తున్నాడు. నాయికకు అంత దర్పం తగదని చెలిమి కత్తెలు హెచ్చరిస్తున్నారు. 'గొప్ప వ్యక్తి అయిన నీ స్వామి నిన్ను కోరి నీ వాకిట వచ్చి నిలుచున్నాడు. నమ్రతతో, వినయంతో నీ ప్రియుని ఆలకించకుండా నిరాదరిస్తున్నావు. నీకు ఇది తగదు సుమా! నీకింత నిలకడ లేని మనస్సు ఉండకూడదు. కఠిన హృదయంతో ప్రవర్తిస్తున్నావు. నీదరి చేరి, నీ చేయి పట్టి వేడుకొనిన నీ విభుని నిరాదరిస్తున్నావు. ఇంతటి వెగటేలే జవ్వని? అంత గొప్ప స్వామిని మన్నించి, స్వీకరించి అతనిని కూడవే' అని చెలికత్తెలు నాయికకు హితవు చెబుతున్నారు.

చిత్రం – వివరణ: డా. చెలికాని మురళీకృష్ణారావు